ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 16.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యావత్ పాలనా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

2. రాగల 48 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

3. క్షయ వ్యాధి నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు కృష్ణాష్టమిని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

**CM:**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపధ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. SDRF, NDRF బృందాలను ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మోహరించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఆ బృందాలు సహాయ చర్యలు కొనసాగించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అవసరమైతే సహాయ శిబిరాలకు తరలించాలని

ఆదేశించారు. చెరువులు, కుంటలు, ఇతర జలాశయాల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నీటి విడుదల సమాచారాన్ని కలెక్టర్లు
క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని నీటి పారుదల శాఖ అధికారులను కోరారు. వర్షాల వల్ల నీటి నిల్వ, దోమల వ్యాప్తి దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు చేపట్టాలని, గ్రామీణ, పట్టణ, స్థానిక సంస్థలను ఆదేశించారు.

MIDDAY
**MULUGU కలెక్టర్**

వచ్చే 4 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని , అత్యవసరం అయితేనే బయటికి రావాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు బంధువుల ఇండ్లలో గాని , దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో గానీ సురక్షితంగా ఉండాలని సూచించారు.

**బైట్ ... దివాకర టి.ఎస్.**

పిటిసి, ములుగు

**గ్రామాలకు రాకపోకలు బంద్**

కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి అన్ని వాగులు, వంకలు పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలోని ప్రాజెక్టులకు వరద నీరు పెరగడంతో కొమరం భీం ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తి 58 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతుండగా, వట్టి వాగు ప్రాజెక్ట్ నాలుగు గేట్లు ఎత్తి 10 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

**EDUPAYALA:**

మెదక్ జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ ఆలయం ఈరోజు మూడో రోజు కూడా వరదలో మునిగి ఉంది. భక్తుల దర్శనార్థం ఆలయ అధికారులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం వద్ద ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు చేశారు. సింగూర్ లోని నక్కవాగు నుంచి సుమారు 25 వేల క్యూసెక్కుల వరద జలాల్ని విడుదల చేయడంతో వనదుర్గ కాలువ పొంగి పొర్లుతోంది.

**PTC, MDK**

**RAILWAYS RAIN**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు సికింద్రాబాద్ రైల్ నిలయంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రైళ్ల నిర్ణీత వేళల్లో మార్పులు , అంతరాయాలపై ప్రయాణీలకు ఖచ్చితమైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు.

డెస్క్

**WEATHER:**

తెలంగాణ వ్యాప్తంగా రాగల 48 గంటల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రీ కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో రాగల 24 గంటల్లో అక్కడక్కడా అత్యంత భారీ వర్షం కురవ వచ్చునని తెలిపింది. భద్రాద్రీ కొత్తగూడెం, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో రేపు కూడా పలు చోట్ల అత్యంత భారీ వర్షం కురవవచ్చునని పేర్కొంది.

**PN**

**BJP:**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయ్ వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్, నాంపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు రామచందర్ రావు, వాజ్ పేయ్ పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వాజ్ పేయ్ దార్శనిక నాయకత్వంలో మన దేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రపంచ శక్తిగా ఎదిగిందని తెలిపారు.

**PN**

**బండి సంజయ్**

కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో  కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్టీ నేతలతో కలిసి వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత దేశ వైభవాన్ని, విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు  వాజ్ పేయి అని సంజయ్ అన్నారు.

**పిటిసి, కరీంనగర్**

**PARSI NEW YEAR:**

పారశీ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. పారశీలు అందిస్తున్న సేవల పట్ల దేశం గర్విస్తుందని సామాజిక మాధ్యమంలో తెలిపారు. నూతన సంవత్సరం సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను సమకూర్చాలని ఆకాంక్షించారు.

**NSD**

**AMRIT UDYAN:**

ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలోని ఎస్టేట్ లో ప్లుమేరియా గార్డెన్, బన్యన్ గ్రోవ్, బబ్లింగ్ బ్రూక్ లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభించారు. రాష్ట్రపతి భవన్ ఉద్యానంలో ఇకపై ఇవి భాగంగా ఉంటాయని రాష్ట్రపతి సామాజిక మాధ్యమంలో తెలిపారు. ప్రజలు ఈ అమృతోద్యాన్ ను వచ్చే నెల 14వ తేది వరకు సందర్శించవచ్చు.

**NSD**

**'జాతీయ కుటుంబ ప్రయోజన పథకం"**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో జనగామ జిల్లా దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 880 మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందారు.

**పిటిసి, జనగామ**

**గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ - వికారాబాద్**

క్షయ వ్యాధి నిర్మూలనలో వికారాబాద్ జిల్లా దేశానికే ఆదర్శంగా నిలవాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు. ట్యూబర్ కొలసిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్ లో ఏర్పాటైన రెండు రోజుల అవగాహన సదస్సు ను గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... టీబీ లక్షణాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని నివారించవచ్చుని అన్నారు.

**<u>బైట్ ... జిష్ణుదేవ్ వర్మ</u>**

విశిష్ట సేవలందించిన వైద్యులను గవర్నర్ సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రాష్ట్ర టీబీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుదీర్ ప్రసాద్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

బైట్ ... గవర్నర్

పిటిసి, వికారాబాద్

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు , పురుగు మందుల దుకాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని, ఆర్థికంగా లబ్ది పొందాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బొల్లారం, చందుర్తిలో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. మహిళా సంఘాలకు అనేక ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

**JANMASTAMI:**

శ్రీకృష్ణ జన్మాష్టమిని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు. హైదరాబాద్ లోని పలు శ్రీకృష్ణ దేవాలయాల్లోనూ, సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్, నాంపల్లి, అత్తాపూర్, బంజారాహిల్స్, నార్సింగ్, సంగారెడ్డి జిల్లాలోని కంది వద్ద ఉన్న హరే రామ హరే కృష్ణ ఇస్కాన్ శ్రీకృష్ణాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాలను ఈ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. బంజారాహిల్స్ లోని హరే కృష్ణ స్వర్ణ దేవాలయంలో శ్రీ రాధా గోవింద నామ స్మరణతో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

డెస్క్

**FASTAG PASS:**

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిన్న స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశ వ్యాప్తంగా ఉన్న 1,150 టోల్ ప్లాజాల్లో సంవత్సర కాల పరిమితితో కూడిన ఫాస్టాగ్ పాస్ ను పంపిణీ చేసింది.

నిన్న ఒక్క రోజు లక్షా 40 వేల మంది ఫాస్టాగ్ కొన్నారని రోడ్డు రవాణా, ప్రధాన రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16TH AUG, 2025**
**SDP:BL (Released at 16:30) PAGE NO: 01**

**PARSI NEW YEAR:** Prime Minister Narendra Modi today extended greetings and good wishes to the citizens on the commencement of the Parsi New Year. In a social media post, the Prime Minister said that the country is proud of the enduring contributions of Parsis to the nation. Modi also hoped that the year brings happiness, prosperity and good health to all. NSD 5

**AMRIT UDYAN:** President Droupadi Murmu today inaugurated Plumeria Garden, Banyan Grove, and Babbling Brook in the President's Estate. In a social media post, President Murmu informed that the Plumeria Garden, Banyan Grove, and Babbling Brook are now part of the Udyan. Plumeria Garden exhibits grass mounds and curated plantations while Banyan Grove showcases reflexology paths, Panchtatva trails and forest-inspired soundscapes. The Babbling Brook with cascades, sculptural spouts, stepping stones. The Amrit Udyan is open to the public till the 14th of next month. NSD 8

**JANAMASHTMI:** President Droupadi Murmu and Prime Minister Narendra Modi have extended their greetings to all countrymen on the occasion of Janmashtami. In a social media post, President Murmu wrote, Lord Shri Krishna has shown the entire humanity the path of following duties according to righteousness while remaining dedicated to the welfare of all beings. Prime Minister Modi hoped that Janmashtmi, the sacred festival of faith, joy, and enthusiasm will infuse new energy and zeal into people's lives. NSD

**TRIBUTES:** President Droupadi Murmu and Prime Minister Narendra Modi today paid floral tributes to former Prime Minister Atal Bihari Vajpayee at his memorial Sadaiv Atal in the National capital. Union Ministers Rajnath Singh, JP Nadda, Kiren Rijiju, Gajendra Singh Shekhawat, Lok Sabha Speaker Om Birla, Delhi Chief Minister Rekha Gupta **including several other dignitaries** were also present on the occasion.NSD

**EDUPAYALA:**The popular pilgrimage site, Edupayala Vana Durgamma Temple in Medak District, remains submerged for third consecutive day due to heavy flooding. Temple authorities have installed a ceremonial idol of the goddess at Rajagopuram to facilitate darshan for devotees. Special abhisheka rituals and decorative offerings are being performed at new location. The Vanadurga bank is

currently overflowing after receiving an inflow of 25,000 cusecs of floodwater from the Nakka Vagu in Singur into the Vanadurga lake. PTCMDK

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16TH AUG, 2025**
**SDP:BL (Released at 16:36) PAGE NO: 02**

**JANMASHTAMI**: Sri Krishna Janmashtami is being celebrated with fervor across the State today. Long queens were seen at Sri Krishna temples in Hyderabad City especially at ISKCON near Sangeeth junction in Secunderabad, Nampally and Attapur and at Hare Krishna Golden Temple in Banjara Hills, Hare Krishna Heritage Tower in Narsingi and Hare Krishna Cultural Centre at Kandi in Sangareddy. The temples were decked up with flowers and LED lights. The celebrations ensured a blissful and immersive experience for all devotees. At Hare Krishna Golden Temple in Banjara Hills, Janmashtami offered a unique opportunity to have darshan of Lord Sri Krishna’s enchanting forms as Sri Radha Govinda, Sri Godha Krishna and Sri Laddu Gopal. Additional police were deployed to regulate traffic at the temples. DESK 11

**CONGRESS:** The All India unorganised workers and employees’ meeting was held at Gandhi Bhavan today under aegis of the Congress' affiliate body. Pradesh Congress Committee (PCC) president Mahesh Kumar Goud and KKC National chairman Udit Raju attended the meeting as Chief Guests. Speaking at the event, TPCC chief Mahesh Kumar Goud said Congress always stood for rights of workers across all sectors. He stressed that unorganised workers, despite their hard work, remain under recognised and continue to earn meager incomes. He assured workers that he will present concerns of workers before Chief Minister Revanth Reddy. a TPCC statement said. DESK 9

**CM:** The Chief Minister Revanth Reddy in the backdrop of India Meteorological Department (IMD) predicting heavy rains in the State, held discussions with senior officials today. He ordered officials from 15 districts to remain alert. He said SDRF and NDRF teams have already been deployed in the rain-affected districts, and asked the teams to carry out relief operations in coordination with district collectors. Officials were asked to remain vigilant and to shift families from low-lying areas to relief camps. Irrigation department officials and staff were told to continuously monitor the water levels in reservoirs, tanks, and ponds, and to provide prior intimation to collectors and field-level staff before releasing water. Anticipating the rise in seasonal diseases due to water stagnation and mosquito breeding amid heavy rains, the Chief Minister asked the municipal, urban and rural sanitation staff to carry out cleanliness drives without interruption. The Telangana health department has been asked to ensure that all medicines are available and to conduct medical camps wherever required. MIDDAY14

**WEATHER :** The Meteorological Centre, Hyderabad, has warned of very heavy to extremely heavy rainfall at isolated places in Telangana over the next 48 hours. In its forecast issued today, the Met office said extremely heavy rainfall is likely at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Bhadradri Kothagudem, Jayashankar Bhupalpally, Mahabubabad and Mulugu districts during the next 24 hours. Similar conditions are expected in Bhadradri Kothagudem, Hanumakonda, Mahabubabad, Mulugu and Warangal districts tomorrow. Heavy to very heavy rainfall is also likely at isolated places in Hanumakonda, Jagtial, Karimnagar, Khammam, Nirmal, Peddapalli, Suryapet and Warangal districts in the next 24 hours. During the last 24 hours, extremely heavy rainfall was reported at isolated places in Mulugu district, while heavy to very heavy rainfall occurred in several districts the MET office added.PN 11

**BJP:** The Bharatiya Janata Party (BJP) paid tributes to the former Prime Minister Atal Bihari Vajpayee on his death anniversary across the State today. State BJP President Ramchander Rao garlanded Vajpayee's portrait at a function held at the party's State Headquarters at Nampally in Hyderabad . Speaking on the occasion, he hailed Vajpayee as a visionary leader whose tenure marked India's rise as a global power, both economically and strategically. PN 6

**ARREST:** Two members of an inter-state gang who carried out a daylight dacoity at a jewellery store in Chandanagar in Hyderabad earlier this week were arrested by the Cyberabad police. The arrests led to the recovery of nearly 900 grams of stolen silver articles. Investigators identified a total of seven individuals involved in the case. The arrested suspects have been identified as Aashish Kumar Singh and Deepak Kumar Sah, natives of Saran district in Bihar. On August 12, six masked men stormed well known Jewellery shop in Chandanagar and opened fire at deputy manager of store Satish, injuring his left knee. PN 8

**FASTAG PASS:** The National Highways Authority of India (NHAI) has successfully implemented the 'FASTag Annual Pass' facility at one thousand 150 Toll Plazas across the country **on 79th Independence day yesterday.** According to the union Road Transport and Highways Ministry, around 1 lakh 40 thousand users have purchased and activated the annual pass till 7 PM, on the first day of implementation. NSD 6

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16TH AUG, 2025**
**SDP:BL (Released at 17:15) PAGE NO: 04**

**GOVERNOR:** Telangana Governor Jishnu Dev Verma inaugurated a two day Tuberculosis conclave at Anatagiri in Vikarabad District today. Speaking on the occasion, Governor said TB prevention is everybody's responsibility and asked health officials to bring awareness among TB patients by informing advanced available drugs. He also asked officials to bring awareness among people on the symptoms of TB. He aspired at Vikarabad District will stand a role model to entire nation on prevention of TB. Vikarabad MP Konda Visveswara Reddy said the Anatagiri Hills environment is good for curing TB. He asked everyone to strive for prevention of TB. Earlier Governor released a broucher on the occasion. PTC9

**HEADLINES :**

1. Chief Minister Revanth Reddy places entire administration on high alert in the backdrop of forecast of heavy rains in the State.
2. Telangana Governor Jishnu Dev Verma says Tuberculosis prevention is everybody's responsibility.
3. Sri Krishna Janmashtami is being celebrated with fervor across the State today.
4. The Meteorological Centre, Hyderabad, warns of very heavy to extremely heavy rainfall at isolated places in Telangana over the next 48 hours.

**ORDER:**

CM – GOVERNOR – AMIRT UDYAN – TRIBUTES – BJP **//BREAK//** FASTAG – CONGRESS – JANMASTAMI – PM PREZ JANMASTAMI – ARREST – WEATHER – PARSI NEW YEAR – OTHER ITEMS IF ANY